విలేకరులు కావలెను
మెదక్ టుడే తెలుగు దినపత్రిక,జ్వాల తెలుగు న్యూస్ చానల్‌లో పనిచేయుటకు,తెలంగాణ, ఏపీలో నియోజకవర్గ రిపోర్లర్లు, మండల రిపోర్టర్లు కావలెను
వివరాలకు సంప్రదించండి
సి.హెచ్ శివ కుమార్
9494117870,
9553335493

RNI NO,TELTEL/2023/88524

# మెదక్ టుడే

తెలుగు దినపత్రిక MEDAK TODAY

శనివారం, నవంబర్ 23 2024 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 47

## రేవంత్ రెడ్డి తలకాయ లేని ముఖ్యమంత్రి

- అబద్ధాలు చెప్పడం ముఖ్యమంత్రికి అలవాటైనది
- గ్యారెంటీలు అమలు చేయనందుకు ముక్కు నేలకు రాయి
- తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్, రేవంత్ క్షమాపణ చెప్పాలి
- మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమే రావాలంటున్న రైతులు
- రైతులందరూ కళ్ళల్లో నీళ్లు పెట్టుకుని బాధపడుతున్నారు
- మార్పు మార్పు అని ఊదరగొట్టింది కాంగ్రెస్ పార్టీ
- ఏం మార్పు వచ్చింది? .. అన్ని పథకాలు బంద్
- మాజీ మంత్రి హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు






- వాటిని మరింతగా పటిష్టం చేసుకోవాలి
- లోక్‌మంథన్ కార్యక్రమంలో రాష్ట్రపతి పిలుపు
- రెండురోజుల పర్యటన ముగించుకుని ఢిల్లీకి ప్రయాణం

## భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు గొప్పవి

**హైదరాబాద్,నవంబర్22:** భారతీయ సంస్కృతి, ఆచారాలను నిరంతరం పటిష్ఠం చేయాల్సి ఉందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. హైదరాబాద్‌లోని శిల్పారామంలో లోక్‌మంథన్ ప్రధాన కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. దేశ ప్రజల్లో సాంస్కృతిక, స్వాభిమాన్ భావన నెలకొల్పాల్సి ఉందని చెప్పారు. రాష్ట్రాలను బలోపేతం చేసే దిశగా లోక్ మంథన్ కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. '2018లో రాంచీలో లోక్‌మంథన్ కార్యక్రమంలో పాల్గొన్నా. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పటిష్ఠానికి ఈ ప్రయత్నం గొప్పది. ఇందులో పాల్గొంటున్న ప్రతి ఒక్కరిని అభినందిస్తున్నా. భిన్నత్వంలో ఏకత్వం భారతీయ సంస్కృతిలో భాగం. ఇది ఇంద్రధనస్సులోని సౌందర్యాన్ని సూచిస్తుంది' అని ద్రౌపదీ ముర్ము అన్నారు. దేశ సంస్కృతి, సంప్రదాయాలను బలోపేతం చేసే గొప్ప కార్యక్రమం అని లోక్ మంథన్ అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం గర్వంగా భావిస్తున్నానని తెలిపారు. భారతదేశ సంస్కృతి, ఆచార వ్యవహారాలు, మన పరంపర చాలా ఘనమైనవి అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం గురించి మాట్లాడతాం..

వివరాలు 2లో

## చెరువుల ఆక్రమణలపై హైడ్రా దృష్టి

**అధికారులతో కీలక సమావేశంలో నిర్వహించిన రంగనాథ్**

**హైదరాబాద్,నవంబర్22:** ఇకపై చెరువులు అన్యాక్రాంతం కాకుండా హైడ్రా చీఫ్ రంగనాథ్ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. హైడ్రా ఈ ఏడాది జూలైలో ఏర్పడిందని.. అర్బన్ డిజాస్టర్స్, ఎంక్రోచ్‌ల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. శుక్రవారం బుద్ధ భవన్ హైడ్రా కార్యాలయంలో మధ్యాహ్నం 2 గంటలకు కమిషనర్ రంగనాథ్ కీలక సమావేశం నిర్వహించారు. రిటైర్డ్ ఈఎన్సీలు, ఇరిగేషన్ సీఈలు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సీనియర్ అధికారులతో సమీక్ష సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కనుమరుగైన చెరువులపై సంబంధిత శాఖ



అధికారులతో మాట్లాడారు. చెరువులకు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లను అధికారులు నిర్ణయించారు.'ఐఎండీ 1875లో

వివరాలు 2లో

## సన్నాలకు 500 బోనస్ విడుదల



**రైతుల ఖాతల్లోకి నేరుగా జమ**

**/హైదరాబాద్,నవంబర్22:** సన్నాలు పండించిన అన్నదాతల ముఖాల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. రైతుల ఖాతాల్లో క్వింటాకు రూ. 500 చొప్పున బోనస్ డబ్బులు జమవుతున్నాయి. శుక్రవారం పలు జిల్లాల రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు జమయ్యాయి. ఇందుకు సంబంధించిన మెస్సేజ్ లు రైతుల మొబైల్ ఫోన్లకు వస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ఇస్తామని ప్రకటించడంతో సన్న రకాల ధాన్యం మార్కెట్లోకి పోటెత్తుతోంది.ఈ వానాకాలం సీజన్?లో 66.77 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. గతానికి భిన్నంగా దొడ్డు రకాల సాగు తగ్గి, సన్నాల సాగు పెరిగింది. సన్నాలకు సర్కార్ రూ.500 బోనస్ ప్రకటించడంతో వీటి సాగు గతంతో పోలిస్తే ఏకంగా 61శాతం పెరిగింది. పోయినేడు వానాకాలంలో వరి సాగు విస్తీర్ణంలో సన్నాల వాటా 25.05 లక్షల ఎకరాలు (38 ?) ఉంటే.. ఈ సారి అది 40.44 లక్షల ఎకరాలకు పెరిగింది. గత ఏడాది వానాకాలంలో 40.89 లక్షల ఎకరాల్లో దొడ్డు వడ్లు సాగైతే, ఈసారి అది 26.33 లక్షల ఎకరాలకు తగ్గింది. సాగు గణనీయంగా పెరగడంతో దిగుబడిలోనూ సన్న ధాన్యం రికార్డులు సృష్టిస్తోంది. ఈ యేడు సన్న వడ్ల దిగుబడి దాదాపు 93.33 లక్షల టన్నులు ఉంటుందని సర్కారు అంచనా వేసింది. దీంతో రాష్ట్రంలో ఇప్పుడు ఏ మిల్లు చూసినా, ఏ కొనుగోలు సెంటర్ చూసినా సన్న వడ్ల రాసులే కనిపి స్తున్నాయి. సన్నవడ్ల కొనుగోలు కోసం ప్రభుత్వం 7,500 సెంట ర్లు ఏర్పాటు చేసింది సర్కార్. కనీస మద్దతు ధరతో పాటు అదన ంగా బోనస్ ఇస్తోంది ప్రభుత్వం. ఖాతాల్లో ధాన్యం సొమ్ముతో పా టు బోనస్ కూడా జమ అవుతుండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇవాళ పలువురు రైతులకు సన్నాల బోనస్ మెస్సేజ్ లు వచ్చాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోరుట్ల కు చెందిన ఓ రైతు 46 క్వింటాళ్ల 800 గ్రాముల ధాన్యం విక్రయించగా.. 23,400 రూ.ల బోనస్ మొత్తం తెలంగాణ గ్రామీణ బ్యాంకులోని ఆయన ఖాతాలో జమైనట్లు మెస్సేజ్ వచ్చింది. బాదావత్ నరేశ్, హాతియా తండా, కూసుమంచి మండలం, ఖమ్మం జిల్లా నామూడెకరాల్లో పండిన వడ్లను పాలేరు ఐకేపీ సెంటర్ లో మూడు రోజుల కిందట కాంటా వేశారు. 59 క్వింటాళ్ల 20 కేజీలు అయ్యాయి. వాటికి సంబంధించిన డబ్బులు లక్షా 37 వేల 344 రూపాయలు వచ్చాయి.

## ఫిరాయింపులపై స్పీకర్ చర్య తీసుకోవాలి

**లేదంటే సుప్రీంను ఆశ్రయిస్తాం: కెటిఆర్**

**/హైదరాబాద్,నవంబర్22:** ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై శాసనసభాపతి నిర్ణయం తీసుకోకపోతే సుప్రీ ంను ఆశ్రయిస్తామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. అనర్హత పిటిషన్ల విషయమై హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తి నేతృత్వంలోని బెంచ్ తీర్పుపై ఆయన స్పందించారు. మొన్నటి వరకు సభాపతిని ఆదేశించే అధికారం కోర్టుకు లేదని వాదించారని కేటీఆర్ గుర్తు చేశారు. రీజనబుల్ పీరియడ్‌లో నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు సీజే స్పష్టం చేశారని, రీజనబుల్ పీరియడ్ అంటే మూడు నెలలు అని మణిపూర్ కేసులో సుప్రీం ఇచ్చిన తీర్పులో స్పష్టంగా ఉందని కేటీఆర్ పేర్కొన్నారు.





## -12,490 మందికి ఉపాధి !

## ఫార్మా కంపెనీల భారీ పెట్టుబడులు

**హైదరాబాద్,నవంబర్22:** దేశంలోని ప్రముఖ ఫార్మా కంపెనీలు హైదరాబాద్‌లో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. తమ కంపెనీల కార్యకలాపాల విస్తరణతోపాటు.. కాలుష్య రహిత గ్రీన్ ఫార్మా కంపెనీలను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఈ మేరకు సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో వివిధ ఫార్మా కంపెనీల ప్రతినిధులు సమావేశమయ్యారు. ఎంఎస్ఎన్ గ్రూప్, లారస్ ల్యాబ్స్, అరబిందో ఫార్మా, గ్లాండ్ ఫార్మా, డాక్టర్ రెడ్డీస్ లాబోరేటరీస్, హెటిరో ల్యాబ్స్ కంపెనీల ప్రతినిధులు, టీఎస్ఐఐసీ ఛైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ ఆరు కంపెనీలు కలిసి దాదాపు రూ.5260 కోట్లు పెట్టుబడులు పెట్టనున్నాయి. వీటి ద్వారా ఫార్మా రంగంలో 12490 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. ఇప్పటికే ప్రభుత్వం గుర్తించిన ఫార్మా సిటీలో వీటికి అవసరమైన యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం స్థలాన్ని కేటాయించనుంది.ఎంవోయూల ఒప్పందాల ప్రకారం ఎంఎస్ఎన్ లాబోరేటరీ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ తో పాటు ఆర్ అండ్ డీ సెంటర్ నెలకొల్పనుంది.లారస్ ల్యాబ్స్, అరబిందో ఫార్మా ఫార్ములేషన్ యూనిట్లు

వివరాలు 2లో

## అనర్హతపై స్పీకర్‌దే తుది నిర్ణయం

- తగిన సమయంలో నిర్ణయం తీసుకునే అధికారం
- ఐదేళ్ల అసెంబ్లీ కాలం దృష్టిలో పెట్టుకోవాలని సూచన
- నాలుగు వారాల గడువు పెడుతూ ఇచ్చిన తీర్పు కొట్టివేత
- అనర్హత పిటిషన్‌పై హైకోర్టు సిజె ధర్మాసనం సంచలన తీర్పు








2లో

## ములుగు జిల్లాలో ఇద్దరు ఇన్ ఫార్మర్ల దారుణ హత్య

# 2024 ఉత్తమ అంతర్గత మత్స్యకారుల జాతీయ అవార్డును రాష్ట్రం అందుకోవడం పట్ల ముఖ్యమంత్రి హర్షం...




/హైదరాబాద్,నవంబర్22: 2024 సంవత్సరానికి ఉత్తమ అంతర్గత మత్స్యకారుల జాతీయ అవార్డును తెలంగాణ రాష్ట్రం అందుకోవడం పట్ల సిఎం రేవంత్ రెడ్డి అధికారులను అభినందించారు. మత్స్య పరిశ్రమల అభివృద్ధికి, చేపట్టిన వినూత్న కార్యక్రమాలకు గుర్తింపుగా ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా అందించే అవార్డు తెలంగాణ రాష్ట్రానికి దక్కింది.కేంద్ర పశు సంవర్థక, మత్స్య, పాడి పరిశ్రమల మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ చేతుల మీదుగా జాతీయ అవార్డును తెలంగాణ అధికారులు అందుకున్నారు. మత్స్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, ఆ శాఖ డైరెక్టర్ శ్రీమతి ప్రియాంక ఆల సచివాలయంలో సీఎం కి అవార్డును అందించారు. తెలంగాణ మత్స్య శాఖ దేశంలోనే అగ్రగామిగా నిలవడంపై ఈ సందర్భంగా సీఎం వారిని అభినందించారు.

# చురుకుగా తెలంగాన తల్లి విగ్రహ ఏర్పాటు పనులు

- పరిశీలించిన సిఎం రేవంత్



/హైదరాబాద్, నవంబర్22: సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు పనులు చురకుగా సాగుఉతన్నాయి. డిసెంబర్ 9న విగ్రహ ఏర్పాటు కు ప్రభుత్వం చురు కుగా సన్నా హాలు చేస్తోంది. పనులు జరుగుతున్న తీరును పరిశీలిం చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం పరిశీలి ంచారు. త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

# ఫార్మా కంపెనీల భారీ పెట్టుబడులు

(మొదటి పేజీ తరువాయి)

యూనిట్లను స్థాపించనుంది.డాక్టర్ రెడ్డీస్ లాబ్స్ ఇంజెక్టబుల్, బయో సిమిలర్ల యూనిట్ ఏర్పాటు చేస్తుంది.హెటిరో ల్యాబ్స్ ఫిని షిడ్ డోస్, ఇంజక్టబుల్ తయారీ పరిశ్రమ నెలకొల్పనుంది.మరో నాలుగు నెలల్లో ఫార్మా కంపెనీలు తమ నిర్మాణ పనులు చేపట్టేందుకు వీలుగా స్థలాలను కేటాయించటంతో పాటు, ఫార్మా సిటీలో అవసరమైన సదుపాయాలు కల్పించాలని ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో డాక్టర్ రెడ్డీ ల్యాబ్స్ డైరెక్టర్ సతీష్‌రెడ్డి, లారస్ ల్యాబ్స్ ఇడి వివి రవికుమార్, గ్లాండ్ ఫార్మా సిఇఒ శ్రీనివాస్, ఎంఎస్ ల్యాబ్స్ సిఎండి ఎంఎస్ఎన్ రెడ్డి, అరబిందో డైరెక్టర్ మదన్‌మోహన్‌రెడ్డి, హెటిరో గ్రూప్ ఎండి బి.వంశీకృష్ణ పాల్గొన్నారు.

# చెరువుల ఆక్రమణలపై హైడ్రా దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పడింది. హైడ్రా జీహెచ్ఎంసీలో భాగం కాదు. ఇది వరకు ఈవీడీఎం పేరుతో జీహెచ్ఎంసీలో భాగంగా ఉండేది.. అప్పుడు ఐఏఎస్‌లు, కమిషనర్లు ఉండేవారు. ఇప్పుడు సెపరేట్ వింగ్‌గా ఏర్పడింది. హైడ్రాకు మొదటి కమిషనర్‌గా ఉండటం సంతోషంగా ఉంది.దేశంలోనే మొదటి సారి హైడ్రా తీసుకొచ్చారు. కేవలం జీహెచ్ఎంసీలో మాత్రమే కాకుండా చుట్టుపక్కల ఉన్న మరో 27 మునిసిపాలిటీల పరిధిలో హైడ్రా పనిచేస్తుంది.. వాటర్ బాడీస్, గవర్నమెంట్ ల్యాండ్స్, పబ్లిక్ అసెట్స్, లేక్స్ ఆక్రమణలకు గురవుతున్నాయి.. వాటికోసం హైడ్రా పనిచేస్తుంది. హైదరాబాద్ అంటేనే గొలుసు కట్టు చెరువులు.. ఒక చెరువుకు మరో చెరువుకు కనెక్టివిటీ ఉండేది..ఇప్పుడు కనెక్టివిటీ లేదు. నాలాలు కూడా సరిగా లేవు. గట్టి వర్షం పడితే ముంపుకు గురవుతాయి..దివిసీమ ఉప్పెన వచ్చినప్పుడు 10వేల మంది చనిపోయారు. పేదరికం వల్ల చాలామంది ముందస్తు సమాచారం లేకపోవడం వల్ల ప్రాణాలు కోల్పోయారు.'ఐఎండీ వల్ల ముందే ఊహించగలుగుతున్నారు.. డిజాస్టర్స్‌లో కూడా మార్పులు వస్తున్నాయి..దేశంలో అర్బనైజేషన్ పెరుగుతుంది.తెలంగాణలో అర్బనైజేషన్ పెరుగుతుంది. వెహికిల్ పాపులేషన్ 80 లక్షలుగా ఉంది. సిటీ ట్రాఫిక్ అడిషనల్ సీపీగా కూడా ఉన్నాను. 2, 3 సెంటిమీటర్ల వర్షం పడితే మూడు, నాలుగు గంటలు ట్రాఫిక్ జామ్ అవుతుంది. మెట్రో సిటీలలో వాతావరణ మార్పులు ఎక్కువగా ఉన్నాయి. క్లౌడ్ బరస్ట్స్ కూడా పెరుగుతున్నాయి. నాలాలు, చెరువులు ఆక్రమణలకు గురయ్యాయి.. వర్షం పడినప్పుడు వరద నీరు ఇంకడానికి చాలా సమయం పడుతుంది. సాయంత్రం 4, 5 గంటలకు వర్షం పడితే భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది.. ఆ నీరు ఇంకడానికి మార్గాలు లేవు.. సిటీలో 150 వాటర్ లాగింగ్స్ ఉన్నాయి.

# ములుగు జిల్లాలో ఇద్దరు ఇన్ ఫార్మర్ల దారుణ హత్య

/ములుగు జిల్లా: నవంబర్22: తెలంగాణ రాష్ట్రంలో సుదీర్ఘ కాలం తర్వాత మావోయిస్టులు బీభత్సం సృష్టించారు. పోలీస్ ఇన్ ఫార్మర్స్ నెపంతో ఓ ప్రభుత్వ ఉద్యోగస్తుడి తో సహా ఇద్దరిని హతమార్చారు. శుక్రవారం రోజున తెల్లవారుజామున వారి ఇళ్ల వద్ద నరికి చంపి పోలీసులకు సవాల్ విసిరారు.ఈ జంట హత్యలు ములుగు జిల్లా వాజేడు మండలం జంగాలపల్లిలో జరిగాయి. తెల్లవారుజామున ఎటాక్ చేసిన మావోయిస్టులు ఇరువురిని హతమార్చారు. మృతులు ఈక అర్జున్,ఈక రమేష్ అనే ఆదివాసీలుగా గుర్తించారు.మృతుడు ఈక రమేష్ ప్రభుత్వ ఉద్యోగి గ్రామ పంచాయతీ సెక్రటరిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. వీరిని నరికి చింపిన మావోయిస్టులు సంఘటన స్థలంలో రెండు లేఖలు వదిలి వెళ్లారు. ఈ లేఖలు వెంకటాపురం వాజేడు ఏరియా కార్యదర్శి శాంత పేరుతో ఉన్నాయి. మృతుడు రమేష్ పేరూరు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ



పోలీస్ ఇన్ఫార్మర్ గా మారడని పక్కనే ఉన్న చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో కూడా మావోయిస్టుల కదలికలు పసిగట్టి పోలీసులకు సమాచారం ఇచ్చే వాడని లేఖలో ఆరోపించారు.SIB డైరెక్షన్ మేరకు ఛత్తీస్‌ఘడ్ తెలంగాణా సరిహద్దులోని లంకపల్లి, జన్నప్ప,ఊట్ల,శ్యామల దొడ్డి, వాయిపేట గ్రామాల్లో స్నేహితులను ఏర్పాటు చేసుకొని మావోయిస్టుల సమాచారం సేకరిస్తున్నాడని



లేఖ లో పేర్కొన్నారు. ఈ మధ్య కాలంలో చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో జరిగిన పలు ఘాతుకాలకు పంచాయితీ కార్యదర్శి రమేష్ కారణమని లేఖలో పేర్కొన్నారు. వాజేడు మండలం పెనుగోలు గ్రామానికి చెందిన ఈక అర్జున్ చేపలవేట పేరుతో అడవికి వచ్చి మావోయిస్టుల డెన్నులను పసిగట్టి పోలీసులకు సమాచారం అందిస్తున్నాడని ఆరోపించారు. వీరిద్దరూ పద్ధతి మార్చుకోక పోవడంతో హతమార్చమని లేఖలో పేర్కొన్నారు..

# భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు గొప్పవి

(మొదటి పేజీ తరువాయి)

పాటిస్తాం అన్నారు. ఇదే మన బలం, ఇదే మన స్థైర్యం అని తెలిపారు. ఇన్ని భిన్న సంస్కృతులు ఒకేచోట ఉండటం నిజంగా చాలా గొప్ప విషయం అన్నారు. ఇవన్నీ కలిసిన సుందరమైన ఇంద్రధనస్సు లాంటి దేశం మనదన్నారు. వనవాసి, నగరవాసి అని లోకమంథన్ కార్యక్రమంలో.. అహల్యాబాయ్ హోల్కర్, రాణి రుద్రమదేవి, ఝూన్సీ లక్ష్మీబాయి వంటి వీరాంగనల పై ప్రదర్శనలు నిర్వహిస్తున్నారని తెలిసి హర్షం వ్యక్తం చేశారు. వారి ప్రేరణ ఎప్పటికీ మనకు అవసరం అన్నారు. విదేశాల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తుండటం అభినందనీయం అన్నారు. ఇండోనేషియా సహా వివిధ దేశాల ప్రతినిధులు ఈ వేదిక ద్వారా తమ సంస్కృతిని ప్రదర్శిస్తుండటాన్ని హృదయపూర్వకంగా అభినందిస్తున్నానని తెలిపారు. భారతదేశ ఆధ్యాత్మిక భావనలు, కళలు, సంగీతలు, విద్య, వైద్య విధానాలు ప్రపంచవ్యాప్తంగా గౌరవాన్ని పొందాయన్నారు. ప్రపంచానికి మనం జ్ఞాన దర్శనం చేశామన్నారు. ప్రపంచమంతా ప్రస్తుత సమయంలో మళ్లీ భారతదేశ జ్ఞానాన్ని పంచాల్సిన అవసరం ఏర్పడింది. విదేశీ శక్తులు శతాబ్దాలుగా మన మీద జులుం ప్రదర్శించాయి. మన సంస్కృతిని, భాషను, సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను విధ్వంసం చేశాయి. మనలో ఐకమత్యాన్ని దెబ్బతీసేలా వ్యవహరించారని తెలిపారు. మనలో బానిస మూలాలను చొప్పించారన్నారు. కానీ మన దేశ ప్రజలు సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తూ.. వీటిని నిరంతరం జీవింపజేశారన్నారు. ఇకపైనా వీటిని కొనసాగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. భారతదేశం బానిసత్వ మూలాలను తొలగించుకునే ప్రయత్నం చేస్తోందన్నారు. రాజ్ పథ్ పేరు కర్తవ్యపథ్ మారిందన్నారు. దర్బార్ హాల్ పేరు.. గణతంత్ర మండప్ గా మార్చామన్నారు. ఇది బానిసత్వ ఆలోచనలను తొలగించే దిశగా జరుగుతున్న ప్రయత్నం అన్నారు. మన ఆలోచనలు కూడా మారాలని తెలిపారు. ఇటీవల.. ఓ హైకోర్టులో మహిళా జడ్జి విగ్రహాన్ని ప్రారంభించారన్నారు. కానీ ఆ విగ్రహం కళ్లకు నల్లని గంతల కట్టలేదని, ఇది మనం సాధిస్తున్న మార్పుకు సంకేతం అన్నారు. మన ఆలోచనలు కూడా మారాలని తెలిపారు. అప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించగలమన్నారు. ఐకమత్యం, సమరసతే మన సభ్యత.. మన భవిష్యత్తు అన్నారు. ఈ దిశగా మనమంతా కలిసి పనిచేద్దామన్నారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. లోక్ మంథన్ కార్యక్రమం అనంతరం బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుగు ప్రయాణం అయ్యారు. నేటితో రాష్ట్రపతి రెండు రోజుల పర్యటన ముగింది.

# రేవంత్ రెడ్డి తలకాయ లేని ముఖ్యమంత్రి

- అబద్ధాలు చెప్పడం ముఖ్యమంత్రికి అలవాటైనది
- గ్యారెంటీలు అమలు చేయనందుకు ముక్కు నేలకు రాయి
- తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్, రేవంత్ క్షమాపణ చెప్పాలి
- మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమే రావాలంటున్న రైతులు
- రైతులందరూ కళ్ళల్లో నీళ్లు పెట్టుకుని బాధపడుతున్నారు
- మార్పు మార్పు అని ఊదరగొట్టింది కాంగ్రెస్ పార్టీ
- ఏం మార్పు వచ్చింది? .. అన్ని పథకాలు బంద్
- మాజీ మంత్రి హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు

/హైదరాబాద్, నవంబర్22: హైదరాబాద్‌కు మూడు దిక్కుల సముద్రం ఉందని చెప్పిన తలకాయ లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. నోటికి ఏది వస్తే అది మాట్లాడడం.. అబద్ధాలు చెప్పడం ముఖ్యమంత్రికి అలవాటు అయిపోయిందని మండిపడ్డారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. గ్యారెంటీలు అమలు చేయనందుకు ముక్కు నేలకు రాసి తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి. కరోనా కష్టకాలంలో కూడా మంత్రుల ఎమ్మెల్యేల జీతాలు బందు పెట్టి రైతులకు రైతుబంధు ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వం. రూ. 15000 రైతుబంధు ఇస్తామని చెప్పి ఉన్న రూ. 10000 కూడా ఎగ్గొట్టిండు రేవంత్ రెడ్డి. ఇది ఏంటి అని ప్రశ్నిస్తే కేసులు పెట్టడం. ప్రతిపక్షాల గొంతు నొక్కడం వంటివి చేస్తున్నాడు. ఇగురం లేనోడు వ్యవసాయం చేస్తే వడ్లు వాగులో గడ్డి గాళ్ళలో కొట్టుకుపోయింది అంట. ఈ రేవంత్ రెడ్డి పాలన ఇట్లనే ఉన్నది. అందుకే నువ్వు ఎనుముల రేవంత్ రెడ్డి కాదు ఎగవేతల రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు విమర్శించారు. అదానీ గురించి ఢిల్లీ కాంగ్రెస్ ఒక మాట గల్లీ కాంగ్రెస్ ఒక్క మాట. రాహుల్ గాంధీ ఏమో అదానీని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాడు. అదానీ నుండి రూ. 100 కోట్ల చెక్కు తీసుకున్న రేవంత్ రెడ్డిని ఏం చేయాలో రాహుల్ గాంధీ చెప్పాలి. అంతర్గత ఒప్పందాలతో కాంగ్రెస్ పార్టీ డ్రామాలు చేస్తున్నది. కేసీఆర్ ఉన్నప్పుడు అదానీ అనేవాడు తెలంగాణకు రాగలిగాడా? ఒక రూపాయి అయినా తెలంగాణలో పెట్టుబడి పెట్టగలిగాడా? అవినీతి ఆరోపణలతో అమెరికాలో అదానీని అరెస్టు చేయాలని చూస్తున్నారు. అలాంటి అదానీతో లోపాయికారీ ఒప్పందం చేసుకుంది రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కేసీఆర్ ఎన్నికల్లో ఇవ్వని హామీలను కూడా అమలు చేశారు. కళ్యాణ లక్ష్మి ఎన్నికల్లో హామీ ఇవ్వకుండా అమలు చేసి చూపించాడు కేసీఆర్. లక్ష రూపాయలు ఆడబిడ్డ పెళ్లికి అందించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. గత 11 నెలల్లో తెలంగాణలో 6 లక్షల పెళ్లిళ్లు జరిగాయి. కాంగ్రెస్ పార్టీ ఆరు లక్షల తులాల బంగారం బాకీ పడింది. బస్సు తప్ప అంత తుస్సే. బస్సు సర్వీసులు తగ్గించి ఆడబిడ్డలను ఇబ్బంది పెడుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని హరీశ్‌రావు మండిపడ్డారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎందుకు సగానికి సగం పత్తి ధర పడిపోయింది? ఇది దళారుల దోపిడీ వల్లే. రూ.7,520 మద్దతు ధరను పత్తి రైతులకు ఇవ్వాలని ప్రభుత్వం డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు



పేర్కొన్నారు.రైతులకు కనీసం రూ.500 బోనస్ ఇవ్వాలని కూడా డిమాండ్ చేస్తున్నాం. దళారులు రూ.6,500కు పత్తి కొనుగోలు చేసి, సీసీఐ కేంద్రాలకు రూ.7,500కు అమ్ముతున్నారు. మిర్చి రైతు లను కూడా ప్రభుత్వం తీవ్రంగా మోసం చేసింది. గత సంవత్సరం రూ.23,000 మద్దతు ధర వస్తే, ఈసారి రూ.13,000 కూడా రావడం లేదు. మాయమాటలు చెప్పి రైతులను నట్టేట ముంచడం మంచిది కాదు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని హరీశ్‌రావు మండిపడ్డారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా అన్ని రకాల పంటలకు మద్దతు ధరతో పాటు బోనస్ ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. పత్తిని రూ.7,500కు కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు తెలిపారు.

# అనర్హతపై స్పీకర్‌దే తుది నిర్ణయం

- తగిన సమయంలో నిర్ణయం తీసుకునే అధికారం
- ఐదేళ్ల అసెంబ్లీ కాలం దృష్టిలో పెట్టుకోవాలని సూచన
- నాలుగు వారాల గడువు పెడుతూ ఇచ్చిన తీర్పు కొట్టివేత
- అనర్హత పిటిషన్‌పై హైకోర్టు సిజె ధర్మాసనం సంచలన తీర్పు

హైదరాబాద్, నవంబర్22: ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు స్పష్టమైన తీర్పునిచ్చింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌లపై షెడ్యూలు ఖరారు చేయాలంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సీజే ధర్మాసనం కొట్టేసింది. తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సూచించింది. నిర్ణయం తీసుకునే అధికారం స్పీకర్‌దేనని కూడా స్పష్టం చేసింది. 10వ షెడ్యూల్ ప్రకారం అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవాలంది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం, ఐదేళ్ల అసెంబ్లీ గడువును దృష్టిలో ఉంచుకొని స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సూచించింది. భారాస తరఫున ఎమ్మెల్యేలుగా గెలిచిన కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్ కాంగ్రెస్‌లో చేరడంతో వారిపై అనర్హత వేటు వేయాలంటూ భారాస ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కె.పి.వివేకానంద్‌లు పిటిషన్లు దాఖలు చేశారు. వీటితోపాటు దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలంటూ భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మరో పిటిషన్ దాఖలు చేశారు. అనర్హత పిటిషన్‌లను స్పీకర్ స్వీకరించకపోవడంతో వారు హైకోర్టును ఆశ్రయించారు. సెప్టెంబరు 9న



దీన్ని విచారించిన సింగిల్ జడ్జి.. 4 వారాల్లో అనర్హత పిటిషన్‌లపై షెడ్యూలు ఖరారు చేయాలని తీర్పు వెలువరించారు. సింగిల్ జడ్జి తీర్పును సవాలు చేస్తూ హైకోర్టులో అసెంబ్లీ కార్యదర్శి వి. నరసింహాచార్యులు దాఖలు చేసిన అప్పీళ్లపై ఇటీవల వాదనలు ముగియగా తీర్పును వాయిదా వేసింది. తాజాగా స్పీకర్ తీసుకోవాలంటూ శుక్రవారం ఉన్నత న్యాయస్థానం తీర్పును వెలువరించింది. దీంతో జంపింగ్ జంపాగ్‌లకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. పారటీ మారిన ఎమ్మెల్యేలపై స్పీకర్ చర్యలు తీసుకునేలా అదేశాలు ఇవ్వాలని కోరుతూ బీఆర్ఎస్ నేతలు పిటిషన్ వేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై 4 వారాల్లోగా టైం ఫ్రేమ్ ఫిక్స్ చేయాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం వినోద్ కుమార్‌కు సింగిల్ బెంచ్ ఆదేశించింది. సింగిల్ బెంచ్ ఆదేశాలను సవాలు చేస్తూ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో అసెంబ్లీ కార్యదర్శి అప్పీల్ చేశారు. అసెంబ్లీ కార్యదర్శి రిట్ అప్పీల్‌పై హైకోర్టు తీర్పు ప్రకటించింది. స్పీకర్ తుది నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు డివిజన్ బెంజ్ స్పష్టం చేసింది.

# రైతుల భూముల్లో ఫార్మాసిటీ ఏర్పాటు వద్దు

- సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

/హైదరాబాద్, నవంబర్22:రైతుల పంటలు పండించే భూముల్లో ఫార్మాసిటీ ఏర్పాటు చేయడాన్ని సీపీఐ వ్యతిరేకిస్తుంది. గిరిజనుల భూములు వారికే ప్రభుత్వం అప్పగించి ఫార్మాసిటీని జనావాసాలు లేని చోట ఏర్పాటు చేయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లాకేంద్రంలోని ఎడ్ల గురువారెడ్డి భవన్‌లో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మంద పవన్‌తో కలిసి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీజేపీ హిందూ ముస్లింల మధ్య గొడవలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నదన్నారు. లగచర్ల ఫార్మాసిటీని ఫోర్త్ సిటీగా మారుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. రూ.2 లక్షల పైన పంట రుణమాఫీ పై కాంగ్రెస్ ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చిందని, వీటిపై ప్రజలకు వివరించే ప్రయత్నం చేయాలని పార్టీ క్యాడర్‌కు ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో ఏం చేసిందని, మరో నాలుగేండ్లలో ఏమి చేస్తారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## సంపాదకీయం

# రేవంత్ వర్సెస్ కేటీఆర్ చుట్టూ తెలంగాణ రాజకీయం

తెలంగాణ రాజకీయం గత కొద్దిరోజులుగా రేవంత్ వర్సెస్ కేటీఆర్‌గా నడుస్తోంది. ఓవైపు గత బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని, అసమర్థ పాలనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ ఆరోపిస్తుంటే.. అధికారంలోకి వచ్చి ఏడాదవుతున్నా సీఎం రేవంత్‌కు పాలన చేతకావడంలేదని బీఆర్ఎస్ విమర్శిస్తోంది. రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ టార్గెట్ చేయగా.. కేటీఆర్‌ను కాంగ్రెస్ టార్గెట్ చేస్తోంది. రెండు పార్టీల కంటే ఇద్దరు వ్యక్తుల మధ్య వార్‌గా తెలంగాణ రాజకీయాల్లో గత కొద్దిరోజులుగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో కేటీఆర్ ఊచలు లెక్కపెట్టాల్సి వస్తోందంటూ రేవంత్ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి. భారత రాష్ట్ర సమితి రాజకీయ వ్యూహం పక్కా ప్లాన్ ప్రకారం వెళ్తోంది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కన్నా రేవంత్ రెడ్డినే ఎక్కువ టార్గెట్ చేస్తోంది. ఒక్కో సారి కాంగ్రెస్ పార్టీని రేవంత్ నాశనం చేస్తున్నారని రాహుల్ కు చెబుతున్నారు కేటీఆర్. గాంధీభవన్ లో గాడ్సే అని.. గాడ్సే శిష్యుడు రేవంత్ అని తాజాగా కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీని ప్రత్యేకంగా బలహీనం చేయాల్సిన పని లేదు..రేవంత్ ను బలహీనం చేస్తే చాలని బీఆర్ఎస్ భావిస్తోంది. హైకమాండ్ వద్ద రేవంత్ పలుకుబడి తగ్గించగలిగితే..ఆయన పనైపోయినట్లేనని తమ పని సులువు అవుతుందని అనుకుంటున్నారు. కేసీఆర్‌కు ఎదురు లేదు అనుకున్న రోజుల్లో.. ఆయనకు పోటీగా ఉన్న నేత దరిదాపుల్లో లేరు. అయితే కింది స్థాయి నుంచి వచ్చిన రేవంత్ రెడ్డి పదేళ్లలోనే సీన్ మార్చేశారు. కేసీఆర్ కు తానే ధీటైన నేత అని నిరూపించారు. దీంతో ప్రజలు ఆయన వైపు మొగ్గారు. కేసీఆర్ ని గద్దె దించి సీఎం పీఠం అయన ఎక్కారు. ఒక వేళ రేవంత్ కాకపోతే కాంగ్రెస్ పార్టీలో కేసీఆర్ కు ధీటైన నేత ఎవరూ లేరన్న అభిప్రాయం ఉండేది. 2014, 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోవడానికి అదే కారణమని 2023లో గెలవడానికి కేసీఆర్ ధీటైన నాయకత్వం ఉండటమే కారణమని రాజకీయ విశ్లేషకులు చెబుతారు. రేవంత్ రెడ్డి ఇంకా యాభైల్లోనే ఉన్న నాయకుడు. ఆయన ఇప్పుడు సీఎంగా స్థిరపడిపోతే తెలంగాణలో ఆయనకు మించిన లీడర్ ఉండరు. ఈ విషయం రాజకీయాల్లో పండిపోయిన బీఆర్ఎస్ అధినేతకు తెలియనిది కాదు. ప్రస్తుతానికి రేవంత్ కు ఉన్న పవర్ హైకమాండ్ వద్ద ఉన్న పలుకుబడితో ముడిపడి ఉంది. ఆయనను హైకమాండ్ వద్ద బలహీనపరిస్తే ఆటోమేటిక్ గా తెలంగాణలోనూ బలహీనమవుతారని అప్పుడు కాంగ్రెస్ కూ దిక్కుండనది బీఆర్ఎస్ పెద్దలు ఆలోచిస్తున్నారు. అందుకే ఏకపక్షంగా రేవంత్ కుటుంబాన్ని టార్గెట్ చేస్తున్నారు. ఆయనతో పాటు కొడంగల్ నియోజకవర్గాన్ని సోదరుని తరపున చూసుకుంటున్న రేవంత్ సోదరుడు తిరుపతిరెడ్డిపైనా ఆరోపణలు చేస్తున్నారు. ఆయన కుటుంబసభ్యులపై పదే పదే ఆరోపణలు చేస్తున్నారు. విషయం ఉన్నా లేకపోయినా దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదులు చేసి ఏదో జరుగుతోందన్న అభిప్రాయం కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. బీఆర్ఎస్ వ్యూహం రేవంత్ రెడ్డి కి అర్థమై ఉంటుంది. కాంగ్రెస్ పార్టీని కాదని తనను టార్గెట్ చేస్తున్నారని.. తన కుటుంబాన్ని టార్గెట్ చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీని దెబ్బకొట్టాలని అనుకుంటున్నారని ఆయనకు సులువుగానే అర్థమైపోయి ఉంటుంది. అందుకే విజయోత్సవ సభల్లో రేవంత్ కేసీఆర్ పై తీవ్రంగా విరుచుకుపడుతున్నారు. తాను బీఆర్ఎస్ ను తొక్కకుంటూ వచ్చానని మరోసారి మొలకెత్త నీయనని హెచ్చరికలు జారీ చేశారు. అంటే.. తెలంగాణ రాజకీయం రేవంత్ వర్సెస్ బీఆర్ఎస్ అన్నట్లుగా మారడం స్పష్టమైంది. ఐతే, బీఆర్ఎస్‌కు అర్థంకాని విషయం ఏమిటంటే..ఇప్పుడు కాంగ్రెస్ అధిష్టానం మునపటిలా బలంగా లేదు. పైగా, రేవంత్‌ని దించేస్తే. ఆ స్థాయి ప్రజాకర్షణ కలిగిన నేత ఎవరు? ఈ ప్రశ్నకు కాంగ్రెస్ అధిష్టానం దగ్గర సమాధానం లేదు..అదే రేవంత్ బలం..బీఆర్ఎస్‌కు ఇప్పటికే ఈ విషయం అర్థం కావాలి.

# మెదక్ పట్టణంలో సమగ్ర సర్వే డేటా ఎంట్రీ పరిశీలించిన ఆర్డీవో రమాదేవి



**(మెదక్ ప్రతినిధి)నవంబర్,22, మెదక్ టుడే న్యూస్:**శుక్రవారం మెదక్ పట్టణంలో సిద్ధార్థ హై స్కూల్, ఎంపీడీవో కార్యాలయం, ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జరుగుతున్న డేటా ఎంట్రీ ప్రక్రియను ఆర్డీవో రమాదేవి పరిశీలించారు.ఈసందర్భంగా ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ డేటా ఎంట్రీ ఆపరేటర్లు తప్పుడు లేకుండా ఆన్లైన్ ఎంట్రీ నిర్వహించాలని సూచించారు. సమగ్ర కుటుంబ సర్వేలో ప్రజల వివరాలు గోప్యంగా ఉంచాలని అన్నారు.డేటా ఎంట్రీ నమోదులు తప్పులు జరుగుతే సహించేది లేదనిఅన్నారు.ఈకార్యక్రమంలో తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ

# పారదర్శకంగా నిర్వహించాలి

**జిల్లాలో సామాజిక, ఆర్థిక, విద్య రాజకీయ, కుల సర్వే 91.31% పూర్తి**
**2,04,624 కుటుంబాలకు సర్వే చేయడం జరిగింది.**
**కలెక్టరేట్ కార్యాలయం నుండి సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ పై సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్..**

**(మెదక్ ప్రతినిధి)నవంబర్,22, మెదక్ టుడే న్యూస్:**



శుక్రవారం సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ నిర్వహణపై సంబంధిత కంప్యూటర్ ఆపరేటర్స్, మండల అభివృద్ధి అధికారులు, మండల ప్రత్యేక అధికారులతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ ద్వారా తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సామాజిక ఆర్థిక రాజకీయ విద్య కుటుంబ సర్వే అత్యంత పారదర్శకంగా నిర్వహించామని, తుది దశకు చేరుకుందని డేటా ఎంట్రీ నిర్వహణలో సంబంధిత కంప్యూటర్ ఆపరేటర్లకు శిక్షణ నిర్వహించడం జరిగిందని, చెప్పారు. డేటా ఎంట్రీ నిర్వహించేటప్పుడు కోడింగ్ విధానం పరిశీలించుకోవాలని, ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలన్నారు. ఇప్పటివరకు 91.31% సర్వే పూర్తయిందని తెలిపారు. డేటా ఎంట్రీ పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదించాల్సిన అవసరం ఉందని అన్నారు. మండల అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్, ఎంపీ ఓస్ పటిష్ట ప్రణాళికల ద్వారా డేటా ఎంట్రీ నిర్వహణకు సహకరించాలన్నారు. ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ డేటా ఎంట్రీ నిర్వహణకు గాను 369 కంప్యూటర్ ఆపరేటర్లను నియమించుకొని త్వరితగతిన నమోదు ప్రక్రియ పూర్తి చేస్తామని చెప్పారు.ఈ టెలికాన్ఫరెన్స్లో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి శాస్త్రీయ వైఖరిని పెంపొందించే విధంగా గ్రౌండ్ బేస్ లెర్నింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్






**(మెదక్ ప్రతినిధి)నవంబర్,22, మెదక్ టుడే న్యూస్:** శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో గ్రౌండ్ బేస్ లెర్నింగ్ కార్యక్రమం పై సంబంధిత ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథంతో ముందుకు పోవాలని, గ్రౌండ్ బేస్ లెర్నింగ్ విద్య పునాది గట్టిగా ఉంటే ముందు స్థాయి తరగతులలో ఉద్యోగార్ధనలో సమర్థురాలుగా వారి ఎంచుకున్న రంగంలో నిష్ణాతులవుతారన్నారు. ప్రతి టీచరు క్రియేటివ్ గా ఆలోచించి పిల్లలకు వివిధ సబ్జెక్టులలో నాణ్యమైన గుణాత్మక విద్యను అందించాలన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దే దృఢ సంకల్ప ంతో ప్రతి ఉపాధ్యాయుడు అంకుటిత దీక్షతో పనిచేయాలని చెప్పారు.ఇందుకోసం గ్రౌండ్ బేస్ లెర్నింగ్ కార్యక్రమం ముందుకు తీసుకు వచ్చామని ఈరోజు ఈ శిక్షణలో నేర్చు కున్న అంశాలను పాఠశాల స్థాయిలో పాఠ్యాంశం యొక్క సారాంశం ను అర్థమయ్యే రీతిలో బట్టి యుజన్లో కాకుండా శాస్త్రవేత్తలు కనుగొన్న సూత్రా లను ఉద్దేశించి గ్రౌండ్ లెవెల్ లో వారితో చేయించాలన్నారు. తద్వారా విద్యార్థినీ విద్యార్థులు అర్థం చేసుకుని రాబోవు రోజుల్లో శాస్త్రీయ దృక్పథం కలిగిన , విజ్ఞానం విద్యార్థులుగా తయారవుతారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువు కునే విద్యార్థులు మార్కులతోనే సరిపెట్టుకోకుండా నైపుణ్యా లతో కలిగిన విద్యను అందించాలని చెప్పారు గ్రౌండ్ బేస్ లెర్నింగ్ కార్యక్రమాన్ని 20 అంశాలతో రూపొందించామని చెప్పారు. అనేక అంశాలు విద్యార్థి భవిష్యత్తును నిర్ణయిస్తాయి. ఇది విద్య, పుస్తకాలు మరియు పాఠ్యాంశాల గురించి మాత్రమే కాదు. కానీ, విద్య యొక్క వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడంలో అనేక అంశాలు పరిగణలోకి వస్తాయని చెప్పారు.సైద్ధాంతిక మరియు పాఠ్యాంశాల ఆధారిత విద్య కాకుండా, అనేక అంశాలు విద్యార్థి యొక్క మొత్తం వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేయడంలో సహాయపడతాయన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఎంఈఓ సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడ పిల్లలకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం ఒక వరం లాంటిది





**శంకరంపేట ఆర్ మండలంలో 01 కోటి 68 లక్షలు రూపాయలు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పంపిణీ.**
**శంకరంపేట మండలం ఎంపీడీవో కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్, కళ్యాణ్ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన శాసనసభ్యులు.**
**మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు.**
**కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం పే దింటి ఆడబిడ్డలకు వరం లాంటిదని స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు**

**(మెదక్ ప్రతినిధి)నవంబర్,22, మెదక్ టుడే న్యూస్:** శుక్రవారం శంకరంపేట ఆర్ మండలంలో కళ్యాణ లక్ష్మి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేసిన అనంతరం శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ ద్వారా శంకరంపేట ఆర్ మండలంలో కోటి 60 లక్షల రూపాయలతో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకానికి సంబంధించి చెక్కులు పంపిణీ చేశామని, అలాగే సీఎంఆర్ఎఫ్ 6 లక్షల రూపాయలు పంపిణీ చేసినట్లు వివరించారు. మాటల్లో కాకుండా చేతల్లో అభివృద్ధి చేసే ప్రభుత్వం అని చెప్పారు . జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగంగా జరుగుతుందని 470 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి నాణ్యతా ప్రమాణాలతో కొనుగోలు చేసి రైతులకు ఎవరికీ ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టామన్నారు. సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు. మెదక్ జిల్లాలో ఈరోజు జరిగిన ప్రమాదం దురదృష్టకరమని ప్రమాదంలో మరణించిన వారికి సానుభూతి తెలియజేస్తూ మరణించిన వారికి పోస్టుమార్టం తొందరగా నిర్వహించి బాడీ త్వరగా అప్ప చెప్పే విధంగా పటిష్ట చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.ప్రమాదంలో గాయపడిన వారిని చికిత్సలు అందించి త్వరగా కోలుకునే విధంగా ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానని తెలిపారు. ఈకార్యక్రమంలో తాసిల్దార్ మన్నన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ, శంకరంపేట రాజిరెడ్డి గంగా నరేందర్ రమేష్ గౌడ్ జీవన్ బిక్షపతి రాజశేఖర్ శ్రీనివాస్ పిఏసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వివిధ ప్రజాప్రతినిధులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల దసరా ఉత్సవాల్లో.. మెదక్ ఎమ్మెల్యే రోహిత్





**పాపన్నపేట, నవంబర్ 22 మెదక్ టుడే న్యూస్ :** గిరిజనుల దసరా ఉత్సవాల్లో భాగంగా పాపన్నపేట మండలం లోని మొదల కుంట తండాకి చెందిన కాంగ్రెస్ కార్యకర్త శంకర్ నాయక్ ఆహ్వానం మేరకు శుక్రవారం జరిగిన ఉత్సవాల్లో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పాల్గొన్నారు.మొదల కుంట తండాలోని ఆలయంలో జగదాంబ మాత ను,సేవా లాల్ మహారాజ్ ను దర్శించుకున్నారు.అనంతరం శంకర్ నాయక్ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.తదనంతరం ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు.ఇందులో భాగంగా కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి,గోవింద్ నాయక్,ఆకుల శ్రీనివాస్,శ్రీకాంత్ అప్ప,గౌస్,నరేందర్ గౌడ్,ప్రవీణ్ గౌడ్,గణేష్,లక్ష్మణ్ విట్టల్,ఆబేద్ హుస్సేన్,రాజు నాయక్,గిరిజన సోదరులు తదితరులు ఉన్నారు.

## ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ 2.40 రెట్లు సబ్‌స్క్రిప్షన్..!

**హైదరాబాద్:** ఎన్టీపీసీఅనుబంధ సంప్రదాయేతర ఇంధన వనరుల సంస్థ ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ ఐపీఓ 2.40 రెట్లు సబ్ స్క్రైబ్ అయ్యింది. ఐపీఓ ద్వారా వాటాల విక్రయం శుక్రవారంతో ముగిసింది. రూ.10 వేల కోట్ల నిధుల సేకరణ లక్ష్యంతో ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ ఐపీఓకు వెళ్లింది. 59,31,67,575 షేర్లకు 1,42,65,07,242 బిడ్లు దాఖలయ్యాయి. అంటే 2.40 రెట్లు అధికంగా ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ ఐపీఓ సబ్ స్క్రైబ్ అయిందని ఎన్ఎస్ఈ డేటా చెబుతోంది.ఇక రిటైల్ ఇండివిడ్యుయల్ ఇన్వెస్టర్లు 3.39 రెట్లు సబ్‌స్క్రైబ్ చేశారు. క్వాలిఫైడ్ ఇన్‌స్ట్యూషనల్ ఇన్వెస్టర్లు 3.32 రెట్లు సబ్‌స్క్రైబ్ చేస్తే, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు 81 శాతం సబ్‌స్క్రైబ్ చేశారు. యాంకర్ ఇన్వెస్టర్ల ద్వారా ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ రూ.3,960 కోట్ల నిధులు సేకరించింది. తాజా షేర్ల జారీ ద్వారా ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ నిధులు సేకరించింది. ఐపీఓలో షేర్ ధర రూ.102-108గా నిర్ణయించింది.ఐపీఓ ద్వారా సేకరించిన నిధులను ఎన్టీపీసీ రెన్యూవబుల్ ఎనర్జీ (ఎన్ఆర్ఈఎల్) రుణాల చెల్లింపు, కార్పొరేట్ అవసరాలకు వినియోగానికి ఖర్చు చేయనున్నది. ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ ఐపీఓ లీడ్ మేనేజర్లుగా ఐడీబీఐ క్యాపిటల్ మార్కెట్స్ అండ్ సెక్యూరిటీస్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, ఐఐఎఫ్ఎల్ క్యాపిటల్ సర్వీసెస్ (మాజీ ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్), నువామా వెల్త్ మేనేజ్మెంట్ వ్యవహరించాయి.

## కేజ్రీవాల్ కంటే అతిషి వెయ్యిరెట్లు బెటర్.. ఢిల్లీ ఎల్జీ ప్రశంస



**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)కి చెందిన సీఎం అతిషిని లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ప్రశంసించారు. మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కంటే ఆమె వెయ్యి రెట్లు బెటర్ అని అన్నారు. ఇందిరా గాంధీ ఢిల్లీ టెక్నికల్ యూనివర్శిటీ ఫర్ ఉమెన్ ఏడవ స్నాతకోత్సవం శుక్రవారం జరిగింది. ఇందులో పాల్గొన్న లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా మహిళా విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం అతిషిని ఆయన ప్రశంసించారు. 'ఢిల్లీ సీఎం మహిళ కావడం పట్ల ఇవాళ సంతోషంగా ఉన్నా. బహుశా ముందున్న సీఎం (అరవింద్ కేజ్రీవాల్) కంటే ఆమె వెయ్యి రెట్లు మెరుగ్గా ఉన్నారని నేను నమ్మకంగా చెబుతున్నా' అని అన్నారు.కాగా, ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్టై బెయిల్‌పై బయటకొచ్చిన అరవింద్ కేజ్రీవాల్ ఈ ఏడాది సెప్టెంబర్‌లో సీఎం పదవికి రాజీనామా చేశారు. అతిషిని సీఎంగా ఎంపిక చేశారు. అయితే తన నిజాయితీని ఎన్నికల్లో నిరూపించుకుంటానని కేజ్రీవాల్ తెలిపారు. తనపై వచ్చిన అవినీతి ఆరోపణలపై ప్రజల తీర్పు కోరతానని ఆయన అన్నారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత సీఎం పదవి చేపడతానని స్పష్టం చేశారు.

## వైద్యులు చనిపోయాడన్నారు డెడ్ బాడీ లేచి కూర్చుంది..!

**హైదరాబాద్ :** అతడు అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరాడు. వైద్యులు చికిత్స చేశారు. తర్వాత చనిపోయాడని ధృవీకరించారు. రెండు గంటలపాటు ఫ్రీజర్‌లో పెట్టారు. ఆపై మృతదేహాన్ని సంబంధీకులకు అప్పగించారు. వారు ఆ మృతదేహాన్ని అంత్యక్రియల కోసం శ్మశానానికి తరలించారు. మరి కాసేపట్లో చితికి నిప్పుపెడుతారనగా డెడ్ బాడీ లేచి కూర్చుంది. దాంతో అంత్యక్రియలకు హాజరైన భయంతో వణికిపోయారు. తర్వాత తేరుకుని ఆస్పత్రికి తరలించారు. రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో ఈ విచిత్ర ఘటన చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.. జైపూర్‌కు చెందిన 25 ఏళ్ల మూగ, చెవిటి యువకుడు రోహితాష్ ఒక అనాథ. నగరంలోని ఓ అనాథాశ్రమంలో అతను ఉంటున్నాడు. ఈ క్రమంలో గురు వారం మధ్యాహ్నం రోహితాష్ అస్వస్థతకు గురయ్యాడు. దాంతో ఆశ్రమ సిబ్బంది అత డిని జిల్లా ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వైద్యం చేసిన డాక్టర్లు మధ్యాహ్నం రెండు గంటల సమయంలో రోహితాష్ మర ణించాడని ధృవీకరించారు.ఆ తర్వాత ఫార్మాలిటీస్ పూర్తయ్యే వరకు రెండు గంటలపాటు మృతదేహాన్ని ఫ్రీజర్‌లో పెట్టారు. ఆ తర్వాత ఆశ్రమ నిర్వాహకులకు అప్పగి ంచారు. ఆశ్రమ నిర్వాహకులు అంబులెన్స్‌లో మృతదేహాన్ని అంత్యక్రియలకు తరలించారు. అక్క డ కొద్దిసేపైతే చితికి నిప్పుపెడుతారనగా రోహితాష్ లేచి కూర్చున్నాడు. దాంతో ఒక్కసారిగా అం దరూ భయాందోళనకు గురయ్యారు. తర్వాత అతడిని అదే జిల్లా ఆస్పత్రికి తరలించారు.వెంటనే వైద్యులు చికిత్స ప్రారంభించారు. చికిత్స పొందుతూనే ఇవాళ (శుక్రవారం) ఉదయం ప్రాణాలు కోల్పోయాడు. దాంతో ఈ మధ్యాహ్నం అంత్యక్రియలు పూర్తిచేశారు. కాగా ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ సీరియస్ అయ్యారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన నలుగురు వైద్యులను సస్పెండ్ చేశారు. మృతదేహానికి పోస్టుమార్టం చేస్తే లేచి కూర్చునే ఛాన్స్ ఎక్కడిదని, పోస్టు మార్టం చేయకుండానే రిపోర్టు ఎలా చేశారు. ఘటనపై ఆదేశించారు.



## భోగాపురం విమానాశ్రయానికి అల్లూరి సీతారామరాజు పేరుకు ఏపీ కౌన్సిల్ ఆమోదం




**అమరావతి :** ఏపీలోని విజయనగరంలో నిర్మిస్తున్న భోగాపురం విమానాశ్రయానికి ల్లూరి సీతారామరాజు పేరుకు శాసనమండలి ఆమోదం తెలిపింది. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ ప్రభుత్వం ఓటమికి ప్రధాన కారణమైన ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ 2024 రద్దుకు శాసనమండలి ఆమోదం తెలిపింది.శాసన మండలి సమావేశాలు ఆఖరు రోజున మొత్తం 8 బిల్లులకు ఆమోదం తెలిపింది. పదిరోజుల పాటు వివిధ బిల్లులపై మండలిలో చర్చ కొనసాగింది. చివరి రోజూ ఈ బిల్లులపై మండలి చైర్మన్ మోషన్‌రాజు బిల్లులకు మెజారిటీ సభ్యుల కోరిక మేరకు ఆమోదం తెలిపింది.ఏపీ హిందూ ధార్మిక, మత సంస్థలు, దేవాదాయ చట్ట సవరణ బిల్లుకు, పీడీ యాక్ట్ సవరణ బిల్లు, సహజవాయు వినియోగంపై జీఎస్టీ పన్నును తగ్గిస్తూ జీఎస్టీ సవరణ బిల్లుకు ఆమోదం తెలిపింది. ఏపీ మౌలిక సదుపాయాలు న్యాయపరమైన పారదర్శకత జ్యుడిషియల్ ప్రివ్యూ రద్దు, చెత్తపన్ను విధిస్తూ గత ప్రభుత్వం చేసిన చట్టాన్ని, గూడ్స్ అండ్ సర్వీసెస్ సవరణ బిల్లు, లోకాయుక్త సవరణ బిల్లు 2024కు మండలి ఆమోదం తెలిపింది.

## 17.7 బిలియన్ డాలర్లు పతనం.. 657.89 బిలియన్ డాలర్లకు ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు..!



**హైదరాబాద్ :** ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు మరోమారు తగ్గుముఖం పట్టాయి. ఈ నెల 15తో ముగిసిన వారానికి ఫారెక్స్ రిజర్వ్ నిలవ్వలు 17.7 బిలియన్ డాలర్లు పతనమై 657.89 బిలియన్ డాలర్లకు చేరుకు న్నాయని ఆర్బీ ఐ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఈ నెల ఎనిమిదో తేదీతో ముగిసిన వారానికి ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు తగ్గి 675.65 బిలియన్ డాలర్లకు చేరాయి.ఈ నెల 15తో ముగిసిన వారానికి ఫారెక్స్ రిజర్వ్ నిల్వల్లో ప్రధానమైన ఫారిన్ కరెన్సీ అసెట్స్ (ఎఫ్‌సీఏఎస్) 15.5 బిలియన్ డాలర్లు క్షీణించి 569.84 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి.

# చంద్రబాబు ఎప్పుడో అంతర్జాతీయ అవినీతి చేశారు.. పేర్ని నాని ఫైర్

**హైదరాబాద్ :** ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ అవినీతి అంతర్జాతీయ స్థాయికి చేరిందని టీడీపీ నేతలు చేస్తున్న విమర్శలపై మాజీ మంత్రి పేర్ని నాని మండిపడ్డారు. ప్రముఖ వ్యాపారవేత్త అదానీ నుంచి ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ రూ.1750కోట్లు లంచం తీసుకున్నారని వస్తున్న వార్తల నేపథ్యంలో ఆయన స్పందించారు. ఆదానీతో తమ ప్రభుత్వం ఒప్పందం చేసుకోలేదని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకీ)తోనే వైసీపీ ప్రభుత్వం విద్యుత్ కొనుగోలు ఒప్పందం కుదుర్చుకుందని ఆయన వివరించారు.కేంద్ర ప్రభుత్వం ఎవరి దగ్గర విద్యుత్ కొనుగోలు చేస్తుందో తమకు అవసరం లేదని పేర్ని నాని అన్నారు. జగన్ కంటే ఏడాదిన్నర ముందు అదే సెకీతో చంద్రబాబు రకరకాల ధరలతో విద్యుత్‌ను కొనుగోలు చేశారని తెలిపారు. సెకీ నుంచి మిగత రాష్ట్రాల కంటే అధిక ధర వెచ్చించి ఎందుకు విద్యుత్ కొనుగోలు చేశారని ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలు తప్పయితే దాన్ని కూడా రద్దు చేయాలని అన్నారు. గతంలో జగన్‌పై పెట్టిన కేసుల్లో నిజం లేదని సుప్రీంకోర్టు తేల్చేసిందని అన్నారు. సంతకాలు పెట్టిన అధికారుల తప్పు లేదని తేల్చిందని చెప్పారు. అలాంటప్పుడు జగన్ పేరు ఎందుకు ప్రస్తావన ఉంటుందని ప్రశ్నించారు.ఈ అవినీతి కేసులో ఒకవేళ అదానీని అరెస్టు చేస్తే, ఆయనతో పాటు అప్పటి కేంద్ర మంత్రి, సెకీ చైర్మన్‌ను తీసుకెళ్తారని పేర్ని నాని అన్నారు. అందులో జగన్‌కు ఏం సంబంధం ఉందని ప్రశ్నించారు. ఏపీ సీఎం చంద్రబాబు ఎప్పుడో ఇంటర్నేషనల్ లెవల్ అవినీతి చేశారని తెలిపారు. సింగపూర్ మంత్రి ఈశ్వరన్ అరెస్టు గుర్తులేదా అని ప్రశ్నించారు. చంద్రబాబు నాలుగుసార్లు సీఎంగా ఉన్నందుకు రాష్ట్రానికి అప్పులే మిగిలాయని ఎద్దేవా చేశారు.




# రోడ్లపై తెలంగాణ ప్రజల బతుకు వివరాలు బట్టబయలు..

**హైదరాబాద్ :** సమగ్ర కుటుంబ సర్వే పత్రాలు నడిరోడ్డుపై దర్శనమిచ్చాయి. అయితే.. అవి ఖాళీ పేపర్లు కాదు. ప్రజల నుంచి వివరాలు సేకరించిన వాటిని రోడ్డుపై పడేశారు. దీనికి సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. ఈ ఘటనపై మాజీమంత్రి హరీష్ రావు స్పందించారు.రోడ్డుపై సర్వే పత్రాలుతెలంగాణలో సమగ్ర కుటుంబ సర్వే కొనసాగుతోంది. ఈ సర్వేలో భాగంగా.. అధికారులు ఇళ్లకు వచ్చి వివరాలు సేకరిస్తున్నారు. ఆధార్, ఫోన్ నంబర్లు నమోదు చేసుకుంటున్నారు. ఇంకా కీలకమైన సమాచారాన్ని సేకరిస్తున్నారు. అలాంటి సర్వే పేపర్లు ఇప్పుడు నడిరోడ్డుపై దంర్శనమిస్తున్నాయి. ఖాళీ పేపర్లు కాకుండా వివరాలు సేకరించిన పేపర్లు రోడ్డుపై పడి ఉండటం ఇప్పుడు సంచలనంగా మారింది. దీనిపై మాజీమంత్రి హరీష్ రావు ఘాటుగా స్పందించారు.'నాడు నడిరోడ్డు ఎక్కిన ప్రజాపాలన దరఖాస్తులు.. నేడు మళ్ళీ నడి రోడ్డుపై ఇంటింటి కుటుంబ సర్వే పత్రాలు.. ప్రజల వివరాల సేకరణ పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇదీ మరో నిదర్శనం. రోడ్లపై తెలంగాణ ప్రజల బతుకు వివరాలను బట్టబయలు చేయడమేనా మీ సర్వే లక్ష్యం?' అని హరీష్ రావు ప్రశ్నించారు.'సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో వచ్చిన వివరాల భద్రత డొల్ల అని స్పష్టమవుతున్నది. సైబర్ మోసగాళ్ల చేతికి ఈ వివరాలు చిక్కితే ప్రజల పరిస్థితి ఏమిటి? ప్రజల గోప్యతా హక్కుకు భంగం కలిగించేలా ఉన్న ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ ఘటన పట్ల సీరియస్ గా స్పందించాలని, ప్రజల వివరాలకు భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం' అని హరీష్ ట్వీట్ చేశారు.నవంబర్ 6న సర్వే ప్రక్రియ మొదలైంది. 9వ తేదీ నుంచి ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభించారు. ఈ సర్వేలో భాగంగా ప్రభుత్వం కేటాయించిన ఎన్యూమరేటర్లు ఆయా ప్రాంతాల్లోని ఇంటింటికీ వెళ్తూ వివరాలు నమోదు చేసుకుంటున్నారు. కొన్ని ప్రాంతాల్లో ప్రజలు సర్వేకు పూర్తిగా సహకరిస్తుండగా.. మరికొన్ని ప్రాంతాల్లో మాత్రం అభ్యంతరాలు, ఆగ్రహాలు వ్యక్తం చేస్తున్నారు.పలుచోట్ల ఎన్యూమరేటర్లు అడిగిన వివరాలు ఇవ్వడం లేదు. ప్రభుత్వంపై వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నారు. తమ వ్యక్తిగత వివరాలను ప్రభుత్వానికి ఎందుకివ్వాలంటూ ఎన్యూమరేటర్లను ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే ప్రజల నుంచి మిశ్రమ స్పందన వస్తుంటే.. ఈ కుటుంబ సర్వేపై సోషల్ మీడియాలో పలు ప్రచారాలు జరుగుతూ.. జనాలను అయోమయానికి గురి చేస్తున్నాయి.కుటుంబ సర్వేలో భాగంగా బ్యాంక్ ఖాతా వివరాలు అడగటంపై వస్తున్న విమర్శలపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. బ్యాంక్ అకౌంట్ డీటైల్స్ అడగడం లేదని.. కేవలం ఉందా లేదా అన్న విషయం మాత్రమే అడుగుతున్నట్టు వివరించారు. బ్యాంక్ ఖాతాకు ఆప్షన్ అడుగుతున్నామని.. ఆధార్ కార్డు కూడా తప్పనిసరి కాదని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.



# ఆర్ఆర్‌బీ అభ్యర్థులకు గుడ్‌న్యూస్.. పరీక్షల కోసం 42 ప్రత్యేక రైళ్లు..



**హైదరాబాద్ :** త్వరలో ఆర్ఆర్‌బీ ఎగ్జామ్స్ జరగనున్నాయి. ఈ పరీక్షలకు లక్షలాది మంది హాజరుకానున్నారు. వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా సౌత్ సెంట్రల్ రైల్వే చర్యలు చేపడుతోంది. ఆర్ఆర్‌బీ అభ్యర్థుల కోసం 42 ప్రత్యేక రైళ్లు నడపాలని అధికారులు నిర్ణయించారు. వాటి వివరాలు ఇలా ఉన్నాయి.పరీక్షల కోసం 42 ప్రత్యేక రైళ్లురైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్ఆర్‌బీ) పరీక్షలకు రాసే అభ్యర్థులకు దక్షిణ మధ్య రైల్వే గుడ్ న్యూస్ చెప్పింది. 42 ఆర్ఆర్‌బీ ఎగ్జామినేషన్ స్పెషల్ ట్రైన్స్ అందుబాటులోకి తెచ్చింది. ఈ రైళ్లు 23 నుంచి వివిధ తేదీల్లో రాకపోకలు సాగించనున్నాయి.స్పెషల్ రైళ్లు..1. గుంటూరు నుంచి బయలుదేరే గుంటూరు- సికింద్రాబాద్ స్పెషల్ (07101) రైలు నవంబర్ 24 నుంచి 29 వరకు అందుబాటులో ఉంటుంది. ఈ రైలు గుంటూరులో ఉదయం 8 గంటలకు ప్రారంభం అవుతుంది. సికింద్రాబాద్‌కు సాయంత్రం 4.15 గంటలకు చేరుకుంది. ఈ రైలులో మొత్తం జనరల్ సెకెండ్ క్లాస్ కోచ్‌లే ఉన్నాయి. అవి ఐదు సర్వీసులు ఉంటాయి.2. సికింద్రాబాద్ నుంచి బయలుదేరే సికింద్రాబాద్- గుంటూరు స్పెషల్ (07102) రైలు నవంబర్ 24 నుంచి 29 వరకు అందుబాటులో ఉంటుంది. ఈ రైలు సికింద్రాబాద్‌లో సాయంత్రం 5.45 గంటలకు ప్రారంభం అవుతుంది. గుంటూరుకు మరుసటి రోజు తెల్లవారుజామున 2 గంటలకు చేరుకుంది. ఈ రైలులో మొత్తం జనరల్ సెకెండ్ క్లాస్ కోచ్‌లే ఉన్నాయి. ఇవీ సర్వీసులు ఉంటాయి.

3. కరీంనగర్ నుంచి బయలుదేరే కరీంనగర్- కాచిగూడ స్పెషల్ (07103) రైలు నవంబర్ 24 నుంచి 28 వరకు అందుబాటులో ఉంటుంది. ఈ రైలు కరీంనగర్‌లో ఉదయం 6 గంటలకు ప్రారంభం అవుతుంది. కాచిగూడకు మధ్యాహ్నం 2 గంటలకు చేరుకుంది. ఈ రైలులో మొత్తం జనరల్ సెకెండ్ క్లాస్ కోచ్‌లే ఉన్నాయి. ఇవి నాలుగు సర్వీసులు ఉంటాయి.4. కాచిగూడ నుంచి బయలుదేరే కాచిగూడ- కరీంనగర్ స్పెషల్ (07104) రైలు నవంబర్ 24 నుంచి 28 వరకు అందుబాటులో ఉంటుంది. ఈ రైలు కాచిగూడలో మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభం అవుతుంది. కరీంనగర్‌కు రాత్రి 11.15 గంటలకు చేరుకుంది. ఈ రైలులో మొత్తం జనరల్ సెకెండ్ క్లాస్ కోచ్‌లే ఉన్నాయి. ఇవి కూడా నాలుగు సర్వీసులు ఉంటాయి.5. నాందేడ్ నుంచి బయలుదేరే నాందేడ్- తిరుపతి స్పెషల్ (07105) రైలు నవంబర్ 23న అందుబాటులో ఉంటుంది. ఈ రైలు నాందేడ్‌లో మధ్యాహ్నం 12.25 గంటలకు ప్రారంభం అవుతుంది. తిరుపతికి మరుసటి రోజు ఉదయం 6.25 గంటలకు చేరుకుంది. ఈ రైలులో సెకెండ్ ఏసీ, స్లీపర్ క్లాస్ కోచ్‌లు ఉంటాయి. ఒక సర్వీసు మాత్రమే ఉంటుంది.

6. తిరుపతి నుంచి బయలుదేరే తిరుపతి- నాందేడ్ స్పెషల్ (07106) రైలు నవంబర్ 24న అందుబాటులో ఉంటుంది. ఈ రైలు తిరుపతిలో మధ్యాహ్నం 3.35 గంటలకు ప్రారంభం అవుతుంది. నాందేడ్‌కి మరుసటి రోజు ఉదయం 8.35 గంటలకు చేరుకుంది. ఈ రైలులో సెకెండ్ ఏసీ, స్లీపర్ క్లాస్ కోచ్‌లు ఉంటాయి. ఇది ఒక సర్వీసు మాత్రమే ఉంటుంది.7. కాకినాడ టౌన్ నుంచి బయలుదేరే కాకినాడ టౌన్- తిరుపతి స్పెషల్ (07107) రైలు నవంబర్ 24 నుంచి నవంబర్ 29 వరకు అందుబాటులో ఉంటుంది. ఈ రైలు కాకినాడ టౌన్‌లో ఉదయం 6.30 గంటలకు ప్రారంభం అవుతుంది. తిరుపతికి సాయంత్రం 6.15 గంటలకు చేరుకుంది. ఈ రైలులో స్లీపర్, జనరల్ సెకెండ్ క్లాస్ కోచ్‌లే ఉన్నాయి. నాలుగు సర్వీసులు ఉంటాయి.8. తిరుపతి నుంచి బయలుదేరే తిరుపతి- కాకినాడ టౌన్ స్పెషల్ (07108) రైలు నవంబర్ 24 నుంచి నవంబర్ 29 వరకు అందుబాటులో ఉంటుంది. ఈ రైలు తిరుపతిలో రాత్రి 7.45 గంటలకు ప్రారంభం అవుతుంది. కాకినాడ టౌన్‌కి మరుసటి రోజు ఉదయం 9.45 గంటలకు చేరుకుంది. ఈ రైలులో స్లీపర్, జనరల్ సెకెండ్ క్లాస్ కోచ్‌లే ఉన్నాయి. నాలుగు సర్వీసులు ఉంటాయి.9. కాచిగూడ నుంచి బయలుదేరే కాచిగూడ- కర్నూలు సిటీ స్పెషల్ (07109) రైలు నవంబర్ 24 నుంచి 26 వరకు అందుబాటులో ఉంటుంది. ఈ రైలు కాచిగూడలో ఉదయం 10.20 గంటలకు ప్రారంభం అవుతుంది. కర్నూలు సిటీకి మధ్యాహ్నం 2.15 గంటలకు చేరుకుంది. ఈ రైలులో మొత్తం జనరల్ సెకెండ్ క్లాస్ కోచ్‌లే ఉన్నాయి. ఇవి మూడు సర్వీసులు ఉంటాయి.10. కర్నూలు సిటీ నుంచి బయలుదేరే కర్నూలు సిటీ- కాచిగూడ స్పెషల్ (07110) రైలు నవంబర్ 24 నుంచి 26 వరకు అందుబాటులో ఉంటుంది. ఈ రైలు కర్నూలు సిటీలో మధ్యాహ్నం 3.20 గంటలకు ప్రారంభం అవుతుంది. కాచిగూడకి రాత్రి 8.40 గంటలకు చేరుకుంది. ఈ రైలులో మొత్తం జనరల్ సెకెండ్ క్లాస్ కోచ్‌లే ఉన్నాయి.11. హూబ్లీ నుంచి బయలుదేరే హూబ్లీ- కర్నూలు సిటీ స్పెషల్ (07315) రైలు నవంబర్ 24 నుంచి 27 వరకు అందుబాటులో ఉంటుంది. ఈ రైలు హూబ్లీలో రాత్రి 8.15 గంటలకు ప్రారంభం అవుతుంది.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI, MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail medaktoday89@gmail.com-cll, 9948265095-9494117870..Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, medaktoday89@gmail.com 9948265095..